1. ప్రాథమిక పాఠశాలలోని 3వ తరగతిలో 25 మంది బాలురు మరియు 43 మంది బాలికలు చదువుచున్నారు. అయితే 3వ తరగతిలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత ?
2. ఒక తోటలో 32 జామ చెట్లు ఉన్నాయి. మామిడి చెట్లు, జామ చెట్ల కంటె 17 ఎక్కువ ఉన్నాయి. అయితే మామిడి చెట్లు ఎన్ని ?
3. ఒక బుట్టలో 20 మామిడి పండ్లు, 35 దానిమ్మ పండ్లు ఉన్నాయి. అయిన ఆ బుట్టలో మొత్తం ఎన్ని పండ్లు ఉన్నాయి?
4. ఒక చెట్టుపై 35 పెద్ద ఉడుతలు మరియు 22 చిన్న ఉడుతలు నివశిస్తున్నాయి. అయితే చెట్టు పై నివశించే ఉడుతలు ఎన్ని?
5. ఒక గులాబీ తోటలో 42 ఎర్ర గులాబీలు, 59 తెల్ల గులాబీలు ఉన్నాయి. మొత్తం ఎన్ని గులాబీలు ఉన్నాయి?
6. ఒక పుస్తకంలో ప్రీతి సోమవారం రోజున 26 పేజీలు చదివింది, మంగళవారం 31 పేజీలు చదివింది. అయిన ప్రీతి మొత్తం ఎన్ని పేజీలు చదివింది?
7. ఒక చెట్టుపై 12 చిలుకలు, 16 కాకులు వాలాయి. ఆ చెట్టుపై వాలిన మొత్తం పక్షులు ఎన్ని ?
8. ఒక చెరువులో 49 పెద్ద జెల్లెలు, 42 కొర్రమీనులు ఉన్నాయి. అయిన ఆ చెరువులో మొత్తం ఎన్ని చేపలు ఉన్నాయి?
9. మా పాఠశాలలో 55 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశారు, 15 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయలేదు. అయిన ఈ రోజు పాఠశాలకు హాజరైన విద్యార్థుల సంఖ్య ఎంత ?
10. ఒక లైబ్రరీలో 22 గణిత పుస్తకాలు, 37 ఇంగ్లీషు పుస్తకాలు ఉన్నాయి. అయిన మొత్తం ఎన్ని పుస్తకాలున్నాయి?
11. స్మృతిక పుట్టిన రోజున 45 రూపాయల బిస్కట్ ప్యాకెట్, 52 రూపాయల చాక్లట్ ప్యాకెట్లను తీసుకొంది. అయిన స్మృతిక షాపులో చెల్లించిన డబ్బులెన్ని ?
12. ఒక క్రికెటర్ టెస్ట్ మ్యాచ్ లలో 37 సెంచరీలు, వన్డే మ్యాచ్ లలో 28 సెంచరీలు చేశాడు. మొత్తం ఎన్ని సెంచరీలు చేశాడు.
13. ఒక డబ్బాలో 40 ఎర్ర రంగు బంతులు, 55 నీలి రంగు బంతులు ఉన్నాయి. అయిన ఆ డబ్బాలోని బంతులు ఎన్ని?
14. రిషి పాఠశాల గ్రంథాలయం నుండి జూలై 12 న ఒక కథల పుస్తకం తీసుకొన్నాడు. 14 రోజుల తరువాత తిరిగి ఇచ్చాడు. అయిన రిషి ఏ తేదిన తిరిగి ఇచ్చాడు?
15. ఒక తోటమాలి సోమవారం రోజున 27 మొక్కలు నాటాడు, మంగళవారం రోజున 44 మొక్కలను నాటాడు. అయిన ఆ తోటమాలి మొత్తం ఎన్ని మొక్కలు నాటాడు ?

www.nabadi.org